# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయము,

నెం.ఇ3/797(05)/2025-డిపిటిఓ (పల్నాడు) పల్నాడు/ నరసరావుపేట, తేది. 22.08.2025.

## OPRS టెండరు ప్రకటన

ఏ.పి.యస్.ఆర్.టి.సి, పల్నాడు జిల్లా జిల్లాలోని నరసరావుపేట, చిలకలూరిపేట మరియు మాచర్ల డిపోలలో గల రిజర్వేషన్ కౌంటర్ల (OPRS- On-line Passengers Reservation System) యందు కాంట్రాక్టు పనులు నిర్వహించుట కొరకు ఆసక్తి కలిగిన కాంట్రాక్టర్ల నుండి సీల్డ్ టెండర్లు ఆహ్వానించడమైనది.

టెండరు దాఖలు చేయడానికి ముందుగా ఈ క్రింది నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించవలెను.

టెండరు ఫారాలు తేదీ 29.08.2025 నుండి 15.09.2025 వరకు అన్ని పనిదినములలో ఉ. 10.30 గంటల నుండి సా. 5.00 గంటల వరకు పల్నాడు జిల్లా లోని అన్ని డిపో మేనేజర్ల వారి కార్యాలయములలో విక్రయించబడును.

పైన తెలుపబడిన కాంట్రాక్టు పనులు OPRS (On-line Passengers Reservation System) నిర్వహణ కొరకు టెండరు ఫారమునకు ధర రు.885/- (GST తో కలిపి)

| Sl. No. | Unit | Name of the Contract | No. of persons to be engaged | Contract Value with 7% profit margin Rs. | EMD Amount on total Contract period Rs. | Contract period |
|---|---|---|---|---|---|---|
| 01. | DPTO/PLND | OPRS | NRT- 2<br>MCL – 2<br>CPT - 2<br>TOTAL - 6 | 1,00,812/- | 61,000/- | 2+1 Yr. |

01) OPRS కాంట్రాక్ట్ విలువ నెలకు రు. 1,00,812/- (7% ప్రాఫిట్ మార్జిన్ తో కలిపి) మరియు కంప్యూటరు మరియు ప్రింటర్ లకు నెలకు రు.3,000/- అద్దె ఛార్జీలు క్రింద ఇవ్వబడును. అవసరమైన చోట అదనపు కంప్యూటరు మరియు ప్రింటర్ లను కాంట్రాక్ట్ దారుడే ఏర్పాటు చేయవలెను. అదనముగా ఏర్పాటు చేసిన వాటికి అద్దె చెల్లించబడదు.

02) పూర్తిచేసిన టెండరు దరఖాస్తులు, నియమ నిబంధనలు ప్రతి పేజీ మీద టెండరు దారుడు తప్పనిసరిగా సంతకము చేయవలెను.

03) సీలు వేసిన కవరుపై టెండరు యొక్క పేరు స్పష్టముగా వ్రాయవలెను. మరియు టెండరు ఫారముపై టెండరు దారుని ఫోటో అతికించవలెను.

04) టెండరు దరఖాస్తు ఎవరి పేరున తీసుకొంటే వారి పేరున మాత్రమే టెండరు దాఖలు చేయవలెను.

05) టెండరు షెడ్యూలులో ప్రకటించిన పనియొక్క కాంట్రాక్ట్ కాలపరిమితి మరియు టెండరు విలువ షెడ్యూలు నందు ఇవ్వబడినది.

06) టెండరుదారులు టెండరు నోటిఫికేషన్ లో చూపబడిన కాంట్రాక్ట్ విలువ మొత్తానికన్నా తక్కువ కోట్ చేయరాదు. అట్లు కోట్ చేసినట్లయితే అట్టి టెండర్లు తిరస్కరించబడును. మరియు దరవత్తు సొమ్ము (EMD) కార్పొరేషన్ కు జమ చేయబడును.

CONTD,..2

07) టెండరుదారుడు లేదా అధీకృత లేఖతో అతని ప్రతినిధులు టెండరు తెరిచే సమయములో తప్పనిసరిగా హాజరుకావలెను.

08) PF, ESI Code, PAN Card మరియు GST Registration కలిగి ఉన్న సంస్థలు, ఏజెన్సీలు, వ్యక్తులు మాత్రమే టెండరు నందు పాల్గొనవలెను.

09) అన్ని అర్హతలు ఒకేలా ఉన్నప్పుడు లాటరీ పద్ధతిపై టెండరు ఖరారు చేయబడును

10) పనియొక్క స్వభావము మరియు పూర్తి వివరములు టెండరు నోటీసు నియమ నిబంధనల యందు పొందుపరచడమైనది.

11) పూర్తి వివరములు మా website:http://www.apsrtc.gov.in ద్వారా తెలుసుకొనగలరు.

12) మిగతా వివరముల కొరకు జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయము- పల్నాడు నందు సంప్రదించగలరు.

13) ఎట్టి కారణము చూపకుండానే టెండర్లు రద్దుచేయుటకు మరియు వాయిదా వేయుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.

14) సంబంధిత అధికారి అనుమతి లేనిదే పని చేయు సిబ్బందిని మార్చకూడదు.

15) టెండర్లు ది. 16.09. 2025 న నిర్వహించబడును.

16) టెండరు షెడ్యూలులో సూచించిన ధరావత్తు మొత్తమును **అకౌంట్స్ ఆఫీసరు, ఏ.పి.పి.టి.డి., పల్నాడు** వారి పేరున తీసిన డిమాండు డ్రాఫ్ట్ జతచేసి జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయము, పల్నాడు లో ఉంచబడిన టెండరు బాక్సునందు తేదీ 16.09.2025న ఉ.10.30 గంటల నుండి మధ్యాహ్నము 02.00 గం.ల మధ్యలో సీల్డ్ కవర్లు టెండరు బాక్సులో వేయవలెను.

17) సీల్ వేయబడిన టెండరు బాక్స్ జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయము, పల్నాడు లో తేదీ 16.09.2025 న మధ్యాహ్నము 03.00 గం.లకు టెండరుదారులు మరియు సెక్యూరిటీ వారి సమక్షములో టెండరు కమిటీచే తెరువబడును.

18) కాంట్రాక్టుదారుడు నియమించిన ప్రతి వ్యక్తికి రు.10,00,000/- (పది లక్షల రూపాయిల) ల ప్రమాద భీమా పాలసీని చేయవలెను. ఆ పాలసీ యొక్క ప్రీమియమును కాంట్రాక్టుదారుడే భరించవలెను. వ్యక్తులను నియమించే ముందే పాలసీ యొక్క నకలును ఆఫీసులో అందచేయవలెను.

జిల్లా ప్రజా రవాణా అధికారి
పల్నాడు జిల్లా/ నరసరావుపేట

దీని నకలు ఈ క్రింది వారికి పంపడమైనది.

1. డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్ (ఓ & సి), జోన్-3,నెల్లూరు వారికి
2. అకౌంట్స్ ఆఫీసర్, పల్నాడు జిల్లా, నరసరావుపేట వారికి.
3. పల్నాడు జిల్లా యందలి అన్నీ డిపో మేనేజర్లకు.
4. ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. SSI / DPTO OFFICE/ NRT to DEPUTE one Constable టెండరు ప్రాసెస్ పూర్తీ అయ్యేంత వరకు తప్పక హాజరు కావలెను.

## O.P.R.S

### టెండరు నియమ నిబంధనలు

01. పని స్వభావము : పల్నాడు జిల్లాలోని నరసరావుపేట, చిలకలూరిపేట మరియు మాచర్ల డిపోలలో గల రిజర్వేషన్ కౌంటర్ల యందు ఆన్ లైన్లో టిక్కెట్లు ఇచ్చుట

02. అభ్యర్ధులకు ఉండవలసిన అర్హత : P.U.C లేదా ఇంటర్మీడియట్ లేదా తత్సమా నమైన (10+2 వ తరగతి) పరీక్ష పాసై ఉండవలెను మరియు కంప్యూటరు నాలెడ్జ్ కలిగి ఉండవలెను.

03. పనిచేయు సిబ్బందికి కాంట్రాక్ట్ దారుడు చెల్లించవలసిన కనీస జీతము : రు. 16, 802/- (పి. యఫ్ , ESI, EDLIF & 7% మార్జిన్ తో కలిపి)

04. ప్రస్తుత పనివారల సంఖ్య : 6 మంది. సిబ్బందిని పెంచుకొనుటకు లేదా తగ్గించుకొనుటకు అధికారము కలదు.

05. ఈ కాంట్రాక్టు కాల వ్యవధి 2 సంవత్సరములు మాత్రమే. పనితనము సంతృప్తిగా ఉండి ఏ విధమైన ఫిర్యాదులు లేని యెడల కాల వ్యవధి ఒక సంవత్సరము వరకు పొడిగించుటకు అవకాశము కలదు.

06. ఈ కాంట్రాక్టు నిమిత్తము చెల్లించవలసిన దరావత్తు సొమ్ము (ఇ.యం.డి) రు. 61, 000/- (కాంట్రాక్ట్ కాలము మొత్తముపై) కాంట్రాక్ట్ విలువ రు. 1,00,812/- (7% ప్రాఫిట్ మార్జిన్ తో).

07. టెండరు ఫారము కొరకు రు.885/- లు చెల్లించి పల్నాడు జిల్లా నందు గల అన్ని డిపో మేనేజర్ల వారి కార్యాలయములలో ది. 29.08.2025 నుండి 15.09.2025 వ తేది సాయంత్రము 05.00 గంటలు వరకు అన్ని పనిదినములలో పొందవచ్చును.

08. టెండరు ఫారములు పోస్టులో పంపబడవు.

09. దరావత్తు సొమ్ము అకౌంట్స్ ఆఫీసర్, ఎ.పి.పి..టి.డి., పల్నాడు జిల్లా, నరసరావుపేట, వారి పేరు మీద తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ ను పూర్తి చేసిన టెండరు ఫారముకు జతపరచవలయును. దరావత్తు సొమ్ము (ఇ.యం.డి) లేకుండా వేసిన టెండర్లు అంగీకరించబడవు.

10. కాలము నెంబరు 6 లో సూచించిన కాంట్రాక్ట్ విలువ కన్నా తక్కువ కోట్ చేసిన టెండరు ఫారములు తిరస్కరించబడును. మరియు ఇ.యం.డి మొత్తమును కార్పొరేషన్ కు జమచేయబడును. అన్ని టెండరు ఫారములు ఒకేలా ఉన్నచో లాటరీ నిర్వహించబడును.

11. అన్నివిధముల సక్రమముగా పూర్తి చేసిన టెండరు ఫారమును దరావత్తు సొమ్ము డిమాండ్ డ్రాఫ్ట్ తో జతపరచి సీలు వేసిన కవరును ది. 16.09.2025 వ తేది మధ్యాహ్నము గం.02.00 లోపు జిల్లా ప్రజా రవాణాధికారి వారి కార్యాలయములో ఉంచబడిన టెండర్ బాక్సులో వేయవలెను.

12. టెండరుదారుడు టెండరు తెరువబడు రోజున తప్పనిసరిగా పాల్గొనవలెను.

13. ఏ.పి.యస్.ఆర్.టి.సి సెక్యూరిటీ మరియు టెండర్ దారుల సమక్షములో ది. 16.09.2025 వ తేది మధ్యాహ్నము 02.00 గంటలకు టెండరు బాక్స్ సీలుచేయబడును మరియు ఆదేరోజు మధ్యాహ్నము 03.00 గంటలకు సీలు వేసిన టెండరు బాక్స్ ను టెండరుదారుల సమక్షములో టెండరు కమిటీ వారిచే తెరవబడి టెండరు కేటాయింపు జరుగును.

14. టెండరుఫారము ఒకరి పేర మీద తీసుకొని మరొకరి పేర మీద టెండరు వేసిన యెడల దానిని తిరస్కరిచబడును మరియు ఇ.యం.డి సొమ్ము కార్పొరేషన్ కు ఫోర్ ఫీట్ చేయబడును.

15. పి.యఫ మరియు పాన్ కార్డ్ పత్రములు మరియు GST రిజిస్ట్రేషను కలిగి వున్న వారు మాత్రమే టెండరు నందు పాల్గొనవలెను.

16. వేతన విషయములో లేబరు కమీషనరు వారి నుండి ఏ ఆక్షేపణలు మరియు వివాదములు తలెత్తిన యెడల దానికి కాంట్రాక్ట్ దారుడే పూర్తి బాధ్యత వహించవలెను.

17. తన వద్ద పనిచేయుచున్న పనివారల పూర్తి వివరములను తెలియజేస్తూ సంబంధిత పత్రమును జిల్లా ప్రజా రవాణాధికారి వారి కార్యాలయము లోని వారికి పొందుపరచవలెను. కాంట్రాక్ట్ లోని పనివారలు వారికి సూచించిన ప్రదేశములలో ఆన్ లైన్ టిక్కెట్ బుకింగ్ మరియు రిజర్వేషన్ బుకింగ్ నందు ప్రయాణీకులకు టిక్కెట్లు ఇచ్చు సమయమున ప్రయాణీకులతో మర్యాదగా ప్రవర్తించవలెను. ఏమైనా కంప్లయింట్ వచ్చినచో పెనాల్టీ విధించబడును. దానిని కాంట్రాక్ట్ దారుడే భరించవలెను.

18. కాంట్రాక్ట్ దారుడు తన వద్ద పనిచేయు కార్మికులకు యూనిఫారం, ఐడెంటిటీ కార్డ్ సరఫరా చేయవలెను.

19. ప్రమాదవశాత్తు కాంట్రాక్ట్ నందు పనిచేయు సిబ్బంది మరణించినచో కాంట్రాక్ట్ దారుడే పూర్తి బాధ్యత వహించవలెను. సంస్థకు ఎట్టి బాధ్యత లేదు.

20. ఈ కాంట్రాక్ట్ పనులు నిర్వహణకు కాంట్రాక్ట్ దారుడు **అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ లేబరు, నరసరావుపేట వారి** నుండి సంబంధిత అనుమతి పత్రము పొందిన తరువాతనే కాంట్రాక్ట్ పనులు నిర్వహించవలసి ఉంటుంది.

21. ఈ కాంట్రాక్ట్ దారుడు తన దగ్గర పనిచేయు వ్యక్తులకు లేబరు కమిషనర్ వారు ఎప్పటికప్పుడు నిర్ణయించే కనీస వేతనము చెల్లించవలెను మరియు అందుకు అవసరమైన రిజిస్టర్ మెయింటెనెన్స్ చేయవలెను. 18 సంవత్సరములు లోపు గాని, 60 సంవత్సరములు పైబడిన వారిని కానీ పై పనుల నిర్వహణకు వినియోగించరాదు.

22. కాంట్రాక్ట్ పొందిన వ్యక్తి మరొక ఉప కాంట్రాక్టర్లకు ఈ కాంట్రాక్ట్ పనులు బదిలీ చేయు అధికారము లేదు. ఇందుకు విరుద్ధముగా జరిగిన యెడల ఈ కాంట్రాక్ట్ కు సంబంధించిన సెక్యూరిటీ డిపాజిట్ రద్దు చేసి సంస్థ ఫండ్స్ కు జమ చేయబడును. కాంట్రాక్ట్ దారుడు మరణించిన యెడల ఆ కాంట్రాక్ట్ రద్దు అగును.

23. కాంట్రాక్టరు మరణించిన సందర్భములో ఒప్పందము ముగిసిపోతుంది. అయినప్పటికి, కాంట్రాక్టరు యొక్క లీగల్ వారసుడి ద్వారా కాంట్రాక్ట్ ను నిర్వహించడానికి అదే నిబంధనలు మరియు షరతులపై అమలు చేయడానికి లీగల్ హైర్ అఫిడవిట్ కార్పొరేషన్ కు సమర్పించిన యెడల కాంట్రాక్ట్ ను అనుమతించవచ్చు. అటువంటి చట్టపరమైన వారసుడి ద్వారా ఒప్పందము చేయించవలెను.

24. కాంట్రాక్ట్ దారుడు కాని, అతని ఏజెంట్ కానీ సంస్థ ఆస్తులకు నష్టము కలిగించిన యెడల ఆ నష్టపరిహారమును ఎలాంటి నోటీసు ఇవ్వకుండానే అతని నెలసరి రెమ్యూనరేషన్ నుండి కాని, అతని సెక్యూరిటీ డిపాజిట్ నుండి కాని రాబట్టుకొను అధికారము సంస్థకు కలదు.

25. టెండరు నోటిఫికేషన్ కు సంబంధించిన ఏవిధమైన అనుమానాలు వచ్చిన యెడల జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయము, పల్నాడు వారిని సంప్రదించవచ్చును.

26. కాంట్రాక్టు పొందిన వ్యక్తి ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కమీషనరు గారి వద్ద తమ పేరు నమోదు చేయించుకొనవలెను మరియు కాంట్రాక్ట్ దారుడు నియమించిన ఒక్కొక్క పని వారి వేతనము నుండి ప్రతి నెల 12% ప్రావిడెంట్ ఫండ్ కంట్రీబ్యూషన్ క్రింద మినహాయించి అందుకు సమానమైన మొత్తమును కాంట్రాక్ట్ దారుని నెలసరి రెమ్యూనరేషన్ నుండి మరియు 0.50% అడ్మినిస్ట్రేషన్ ఛార్జీ తో కలిపి కాంట్రాక్ట్ దారుడు పి. ఎఫ్. ట్రస్టుకు చెల్లించవలెను. వాటికి సంబంధించిన పత్రములు బిల్ కు జతపరచవలెను.

27. 3.25% ఇ.యస్.ఐ కట్టి సంబంధిత కాగితములను సమర్పించవలెను మరియు అన్ని రకముల ప్రభుత్వ పన్నులను చెల్లించి వాటికి సంబంధించిన రశీదులను సమర్పించవలెను. ఇందుకు సంబంధించి ఏమైనా సమస్యలు వచ్చినచో కాంట్రాక్ట్ దారుడే పరిష్కరించుకొనవలెను.

28. కాంట్రాక్ట్ దారుడు అతని కాంట్రాక్టు రద్దు కోరినచో ఒక సంవత్సరము పాటు కాంట్రాక్ట్ కాలము గడచిన తరువాత మాత్రమే 3 నెలల ముందస్తు నోటీసుతో అంగీకరించబడును. ఇందుకు విరుద్ధముగా జరిగిన యెడల అతని సెక్యూరిటీ డిపాజిట్ రద్దు చేసి సంస్థ ఫండ్స్ కు జమ చేయబడును.

29. కాంట్రాక్ట్ పనులు సక్రమముగా నిర్వహించని యెడల లేదా ఈ పనులు నిర్వహణ మీద ఫిర్యాదులు వచ్చిన ఎలాంటి నోటీసు ఇవ్వకుండానే పెనాల్టీ విధించి ఆ పెనాల్టీ రుసుమును కాంట్రాక్ట్ దారుడు నుండి రాబట్టు అధికారము సంస్థకు కలదు.

30. టెండరు దారుడు కోరుచున్న రెమ్యూనరేషన్ అంకెలలో మరియు అక్షరములలో స్పష్టముగా వ్రాయవలెను. దిద్దుడులు ఉన్న యెడల అతని సంతకముతో ధృవీకరించవలయును.

31. ఏ కారణము తెలుపకుండానే టెండర్లు రద్దు చేయుటకు, అవసరమైన నెగోషియేషన్స్ జరుపుటకు టెండర్లు తిరస్కరించుటకు టెండరు కమిటీ వారికి పూర్తి అధికారము కలదు.

32. టెండర్లు కేటాయింపులో టెండరు కమిటీ వారిదే తుది నిర్ణయము.

33. కాంట్రాక్ట్ లబ్ధిదారు టెండర్లు కేటాయింపు అనంతరము ఒక నెల రెమ్యూనరేషన్ కు సమానమైన మొత్తమును సెక్యూరిటీ డిపాజిట్ గా 15 రోజులు లోపు చెల్లించిన అనంతరము మాత్రమే కాంట్రాక్ట్ పనులు నిర్వహించవలసి ఉంటుంది. ఈ సెక్యూరిటీ డిపాజిట్ కు ఎలాంటి వడ్డీ ఇవ్వబడదు. కాంట్రాక్ట్ కాలపరిమితి ఎలాంటి సమస్యలు లేకుండా సక్రమముగా ముగిసిన తరువాత మాత్రమే సెక్యూరిటీ డిపాజిట్ తిరిగి చెల్లించబడును.

34. ఈ కాంట్రాక్ట్ పనుల నిర్వహణకు గాను అవసరమైన సామగ్రిని లైసెన్సు దారుడే సమకూర్చుకొనవలెను. ఎలక్ట్రికల్ ఛార్జీలు మరియు నెట్ ఛార్జీలు కాంట్రాక్ట్ దారుడే భరించవలెను. ఇందు నిమిత్తము కంప్యూటరు మరియు ప్రింటర్ లకు రు.3,000/-లు అదనముగా కార్పోరేషన్ చెల్లించును. ఏ కారణము తెలుపకుండానే ఒక నెల అడ్వాన్స్ నోటీసుతో కాంట్రాక్ట్ రద్దు పరచు అధికారము కార్పోరేషన్ కు కలదు.

35. కాంట్రాక్ట్ పనుల నిర్వహణకు గాను నియమించిన పనివార్ల పేర్లను సంస్థకు తెలియజేయవలెను.

36. కాంట్రాక్ట్ కాలపరిమితి ముగిసిన అనంతరము కూడా ఈ పనుల నిర్వహణకు తిరిగి టెండర్లు కేటాయింపు జరిగి క్రొత్త కాంట్రాక్ట్ నియామకము జరిగే వరకు ప్రస్తుతము ఉన్న కాంట్రాక్ట్ దారుడే కాంట్రాక్ట్ పనులు నిర్వహించవలసి ఉంటుంది.

37. టెండర్ల కేటాయింపు అనంతరము టెండర్ లబ్ధిదారుడు టెండరు కేటాయింపు తేది నుండి 15 రోజుల లోపు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించి రు.100/- నాన్-జుడిషియల్ స్టాంప్ పేపర్ మీద డిస్ట్రిక్ట్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ , పల్నాడు వారి వద్ద అగ్రిమెంట్ చేసుకొనవలెను. లేని యెడల అతని దరావత్తు సొమ్ము (ఇ.యం.డి) రద్దు చేసి సంస్థ ఫండ్స్ కు జమ చేయబడును.

38. ప్రస్తుతము ఉన్న నియమ నిబంధనల ప్రకారము కాంట్రాక్ట్ దారుని నెలసరి రెమ్యూనరేషన్ నుండి ఇన్ కంటాక్స్ మరియు జి.యస్.టి హోల్డర్ లకు జి.యస్.టి, టి.డి.యస్ రికవరీ చేయబడును. **జి.యస్.టి పేమెంట్ చేసినట్లుగా రిటర్న్ ప్రూఫ్ (GSTR-2B) చూపించినచో జి.యస్.టి తిరిగి ఇవ్వబడును.**

39. ప్రతినెల 5వ తారీఖున బిల్లులు సంబంధిత కార్యాలయము నందు సమర్పించి 10 వ తారీఖు కల్లా సిబ్బంధికి జీతములు చెల్లించవలెను. అలా చేయని యెడల మరియు వరుసగా రెండు నెలల బిల్లులు సమర్పించక పోయినను తగు చర్యలు తీసుకొనబడును.

40. ట్రాఫిక్ సూపర్ వైజర్ల ఆదేశాలను తూ. చ తప్పకుండ పాటించవలెను. దీనిపై ఫిర్యాదులు వచ్చిన యెడల పెనాల్టీ విధించబడును.

41. కాంట్రాక్ట్ దారుడు తనచే నియమించబడిన పనివారలకు "వీక్లీ ఆఫ్" ఇవ్వవలెను. "వీక్లీ ఆఫ్" కాంట్రాక్ట్ దారుడే భరించి దానికి తగిన విధముగా ఏర్పాటు చేసుకొనవలెను.

42. ఈ కాంట్రాక్టు పనులు నిర్వహించుటకు గాను లైసెన్సు దారుడుగాని, అతని ఏజెంట్ గాని, ప్రతిరోజు 24 గంటలు అందుబాటులో ఉండవలయును. ఈ పనులు నిర్వహణకు ఏ క్షణములో నైనా తనిఖీ చేయు అధికారము ఆర్.టి.సి అధికారులకు కలదు.

43. కాంట్రాక్ట్ దారుడు గాని, అతను నియమించుకొని పని చేయించుకొను వ్యక్తులు గాని ఏ.పి.యస్.ఆర్.టి.సి నందు ఉద్యోగము కోరు హక్కు ఎట్టి పరిస్థితులలోను లేదు.

44. అమలులో ఉన్నటువంటి చట్టపరమైన ఆదేశాలను, సంస్థ ఎప్పటికప్పుడు ఇచ్చు ఆదేశాలను తప్పక పాటించి అమలుపరచవలెను.

45. టెండరు దారుడు టెండర్ నోటీసు చదివినట్లుగా తన సంతకము ద్వారా ధృవీకరించవలెను.

46. 2 సంవత్సరముల ఐ.టి రిటర్న్స్ మరియు టర్న్ ఓవర్ సమర్పించవలెను.

47. కాంట్రాక్టర్ ప్రతి వ్యక్తికి రూ.10,00,000/- చొప్పున ఈ కాంట్రాక్టు కింద నిమగ్నమైన వ్యక్తుల పేరుపై ప్రమాదవశాత్తు మరణ బీమా పాలసీని పొందాలి మరియు అటువంటి బీమా పాలసీ కాపీ ని సంస్థ కార్యాలయము లో రికార్డు నిమిత్తమై అంద జేయవలెను.

ఈ క్రింద తెలియపరచిన డిపోల నందు పని చేయవలసిన సిబ్బంది వివరములు

| Sl. No. | Depot | No.of Computers operated | Place of working | No.of persons required | Total |
|---|---|---|---|---|---|
| 01. | NRT | 1 | NRT B/S | 2 | 2 |
| 02. | CPT | 1 | CPT B/S | 2 | 2 |
| 03. | MCL | 1 | MCL B/S | 2 | 2 |
| Total: | | 3 | Total: | 6 | 6 |

జిల్లా ప్రజా రవాణా అధికారి

పల్నాడు జిల్లా/నరసరావుపేట